manavaarthamirror.com

# వార్త మిర్రర్

సోమవారం,
ఆగస్టు 17, 2026

తెలుగు డిజిటల్ దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# నేడు ఎంసీఆర్ టిమ్స్ ప్రారంభం

**రూ.1,070 కోట్లతో నిర్మాణం..**
**తొలి దశలో 582 పడకలతో వైద్య సేవలు**
**కార్డియాక్, నెఫ్రాలజీ--యూరాలజీ,**
**అవయవ మార్పిడి, ట్రామా సేవలకు ప్రత్యేక కేంద్రం**




హైదరాబాద్, ఆగస్టు 17: నగర ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో సనత్‌నగర్‌లో నిర్మించిన లిమర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎంసీఆర్ టిమ్స్)లి ఆసుపత్రి నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సోమవారం ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**రూ.1,070 కోట్లతో నిర్మాణం**

ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి ప్రాంగణంలో లి22.6 ఎకరాల విస్తీర్ణంలో రూ.1,070 కోట్ల వ్యయంతోలి ఎంసీఆర్ టిమ్స్‌ను నిర్మించారు. మొత్తం లి1,082 పడకల సామర్థ్యంతోలి రూపొందించిన ఈ ఆసుపత్రిలో తొలిదశలో 582 పడకలతో వైద్య సేవలు ప్రారంభం కానున్నాయి. మిగిలిన 500 పడకలను ఈ ఏడాది అక్టోబర్ నాటికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే మే నెల నుంచి ఓపీ విభాగంలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. రోజుకు సుమారు లి200 నుంచి 250 మంది రోగులులి ఓపీ సేవలను వినియోగించుకుంటున్నారు.

**నాలుగు కీలక విభాగాలు**

ఎంసీఆర్ టిమ్స్‌లో ప్రధానంగా నాలుగు కీలక వైద్య విభాగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కార్డియాక్ – గుండె సంబంధిత వ్యాధులు, నెఫ్రాలజీ–యూరాలజీ – మూత్రపిండాలు, మూత్ర సంబంధిత వ్యాధులు, అవయవ మార్పిడి, ట్రామాకేర్ వీటికి అనుబంధంగా మరో లి37 వైద్య విభాగాలులి పనిచేయనున్నాయి. అత్యవసర వైద్యం, క్లిష్టమైన శస్త్రచికిత్సలు, అవయవ మార్పిడి వంటి అధునాతన సేవలు అందుబాటులోకి రానున్నాయి.

**నిమ్స్ తరహాలో స్వయంప్రతిపత్తి**

ఎంసీఆర్ టిమ్స్‌కు నిమ్స్ తరహాలో లిస్వయంప్రతిపత్తి హోదాలి కల్పించారు. దీంతో ఆసుపత్రి తన నిధులను తానే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే ప్రారంభ దశలో ఆసుపత్రి కార్యకలాపాలకు ఇబ్బందులు లేకుండా తొలి ఐదారు సంవత్సరాల పాటు ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో ఆర్థిక సహాయం అందించనుంది.

**పలుమార్లు వాయిదా.. ఎట్టకేలకు ప్రారంభం**

ఎంసీఆర్ టిమ్స్‌ను గత ఏడాది డిసెంబర్‌లో ప్రారంభించాలని ప్రభుత్వం తొలుత భావించింది. అనంతరం ఉగాది నాటికి ప్రారంభించేందుకు ప్రయత్నించినా నిర్మాణ, మౌలిక వసతుల పనులు పూర్తికాకపోవడంతో ప్రారంభోత్సవం వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా అన్ని పనులు పూర్తికావడంతో ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎంసీఆర్ టిమ్స్ అందుబాటులోకి రావడంతో హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ రంగంలో మరింత మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# చంద్రగిరి సమీపంలో ఏనుగుల సంచారం

**ప్రజలను అప్రమత్తం చేయండి.. డ్రోన్లతో ఏనుగుల కదలికలపై నిఘా**
**అటవీ, రెవెన్యూ, పోలీసు శాఖలు**
**సమన్వయంతో పనిచేయాలి: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**



తిరుపతి: చంద్రగిరి సమీపంలోని ఎర్రవారిపాలెం ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ--పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అటవీశాఖ అధికారులను ఆదేశించారు. ఏనుగుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. శేషాచలం అటవీ ప్రాంతంలో ఏనుగులు రెండు గుంపులుగా సంచరిస్తూ రాత్రివేళ అటవీ సరిహద్దు గ్రామాల్లోని పంట పొలాలను ధ్వంసం చేస్తున్నట్లు వచ్చిన సమాచారంపై పవన్ కళ్యాణ్ అటవీశాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**డ్రోన్లతో నిరంతర నిఘా**

ఏనుగుల సంచార మార్గాలను గుర్తించేందుకు డ్రోన్లను వినియోగించాలని అధికారులకు సూచించారు. ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సమీప గ్రామాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు. అటవీ సమీప గ్రామాల్లో రాత్రివేళ ప్రత్యేక గస్తీని పెంచాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజలు రాత్రి వేళ పొలాలకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో మైకులు, మొబైల్ సందేశాలు, స్థానిక సమాచార వ్యవస్థల ద్వారా ప్రజలకు హెచ్చరికలు అందించాలని సూచించారు.

**హనుమాన్ బృందాల మోహరింపు**

అవసరమైన ప్రాంతాల్లో లిఎ.నా.చీ.ఖ.వీ.నా.చీ. బృందాలనులి మోహరించి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అటవీ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అటవీ, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి ఏనుగుల సంచారంపై ప్రజలకు తక్షణ సమాచారం అందించాలని సూచించారు.

**పంట నష్టానికి పరిహారం**

ఏనుగులు పంట పొలాల్లోకి ప్రవేశించి పంటలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో, పంట నష్టంపై అధికారులు నివేదికలు రూపొందించిన వెంటనే అటవీశాఖ ద్వారా లితక్షణ పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామనిలి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఏనుగులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా, వాటి సంచారానికి దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అటవీశాఖ అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.



**కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లను**

# కొనసాగించాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం పథకాన్ని ఎత్తివేయాలని చూస్తుంది**

**నేడు రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసనలు**

**పేద కుటుంబాల ఆత్మగౌరవంతో ముడిపడిన పథకాలివి: కేటీఆర్**

**భారాస శ్రేణులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాలని పిలుపు**

హైదరాబాద్: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ పేద కుటుంబాల్లోని ఆడబిడ్డలకు అందుతున్న ఆర్థిక భరోసాను తొలగించే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ పథకాలను కొనసాగించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం కూడా అందించాలని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో ఆదివారం

(మిగతా 2వ పేజీలో)

# సామాజిక న్యాయమే మా ధ్యేయం

**కేసీఆర్ పాలన..**
**మా పాలనపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం**

**కుటుంబానికి పదవులు..**
**మేం అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించాం**

**భారాస హయాంలో ప్రశ్నపత్రాల**
**లీకేజీలతో యువతకు అన్యాయం**

**మహిళలు, బడుగు వర్గాలకు పెద్దపీట వేస్తున్నాం**

**రైతు సంక్షేమానికి**
**ఇప్పటివరకు రూ.1.70 లక్షల కోట్లు**

**రూ.16,007 కోట్లతో**
**గ్రామీణ రహదారుల అభివృద్ధికి శ్రీకారం**

**మేడారం, ములుగు, పరకాల**
**పర్యటనల్లో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**



వరంగల్: గత ప్రభుత్వ పాలన, తమ ప్రభుత్వ పనితీరుపై అసెంబ్లీ వేదికగా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సెప్టెంబరులో శాసనసభ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో.. గతంలో ఎవరు ఏం చేశారు? తమ ప్రభుత్వం ఇప్పటివరకు ఏం చేసింది? అన్న అంశాలపై సమగ్రంగా చర్చిద్దామని అన్నారు. అవసరమైతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా సభకు తీసుకురావాలని భారాస నేతలకు సవాల్ విసిరారు. ములుగు, హనుమకొండ జిల్లాల్లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం.. మేడారంలో సమ్మక్క–సారలమ్మలను దర్శించుకున్నారు. అనంతరం ములుగు, పరకాలలో జరిగిన ప్రజాపాలన–ప్రగతి బాట కార్యక్రమాల్లో ప్రసంగించారు. భారాస ప్రభుత్వ హయాంలో అధికారాలు, పదవులు ఒకే కుటుంబానికి పరిమితమయ్యాయని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తన ప్రభుత్వంలో మాత్రం సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యమిస్తూ వివిధ వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కేసీఆర్ కుటుంబంలోని కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్, కవితలకు పదవులు దక్కాయని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ వంటి వారికి మంత్రివర్గంలో అవకాశం కల్పించామని చెప్పారు. కడియం కావ్య, బలరాంనాయక్ ఎంపీలుగా ఎన్నికయ్యారని, మహేశ్‌కుమార్‌గౌడ్‌కు పీసీసీ అధ్యక్ష పదవితో పాటు ఎమ్మెల్సీ అవకాశం వచ్చిందని వివరించారు. “వారి పాలనలో కుటుంబానికి ప్రాధాన్యం.. మా పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట” అని సీఎం వ్యాఖ్యానించారు.

**గత పాలనపై సభలోనే తేల్చుకుందాం**

గత ప్రభుత్వ పాలనలో జరిగిన వ్యవహారాలపై ప్రజల్లో అనేక అనుమానాలు, ప్రశ్నలు ఉన్నాయని రేవంత్‌రెడ్డి అన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ నుంచి ఉద్యోగ నియామక పరీక్షల వరకు అనేక అంశాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఉద్యోగ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాల లీకేజీల కారణంగా ఎంతో మంది యువత నష్టపోయారని విమర్శించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి

(మిగతా 2వ పేజీలో)



# కల్తీకి చెక్..
# ‘టీజీ సేఫ్’తో నిఘా

**ఆహారం, మందుల నాణ్యతపై ఒకే వ్యవస్థతో పర్యవేక్షణ**

**ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ విభాగాల సమన్వయానికి కొత్త అడుగు**

**టీజీ సేఫ్ కమిషనర్‌గా అవినాశ్ మహంతి నియామకం**

**తొలి దశలో క్యూర్ పరిధిలోనే ప్రయోగాత్మక అమలు**

హైదరాబాద్: ప్రజలకు సురక్షితమైన ఆహారం, నాణ్యమైన ఔషధాలు అందించడంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఆహార పదార్థాలు, మందుల్లో కల్తీని అరికట్టడంతో పాటు నిబంధనల ఉల్లంఘనపై వేగంగా చర్యలు తీసుకునేందుకు కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు వేర్వేరుగా పనిచేస్తున్న ఆహార భద్రత, ఔషధ నియంత్రణ విభాగాలను సమన్వయం చేస్తూ ‘టీజీ సేఫ్(తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్)’ పేరుతో ఏకీకృత పరిపాలనా వ్యవస్థను తీసుకొచ్చింది. ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్న కల్తీ ఆహారం, నకిలీ మందులు, నిబంధనలకు విరుద్ధంగా తయారీ వంటి అంశాలపై మరింత సమర్థంగా నిఘా పెట్టడం ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశం. టీజీ సేఫ్ కమిషనర్‌గా

(మిగతా 2వ పేజీలో)

## ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్ ఎన్నిక



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 16

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల నిర్మాణం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కూడా గత 30 సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమం చేసి చివరకు తమ లక్ష్యాన్ని సాధించామని ఎమ్మార్పీఎస్ నాయకులు బోయ లింగస్వామి అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లింగరెడ్డిగూడెంలో ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలోనూతన అధ్యక్షుడిగా ఊదరి రాకేష్,ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల చందు,

**ప్రధాన కార్యదర్శిగా ఊదరి రాకేష్,**

కార్యదర్శిగా పుర్రు వంశీ,సాంస్కృతిక కార్యదర్శిగా బోదుల సాయి కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. చౌటుప్పల్ టౌన్ అధ్యక్షునిగా ఊదరి రాకేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు ఆరుట్ల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోదుల లింగస్వామి, బోదుల స్వామి, బోదుల గణేష్, ఆరుట్ల చందు, తదితరులు పాల్గొన్నారు..



## జే ఆర్ సీ కన్వెన్షన్‌లో బండ్ల గణేష్ కుమార్తె వివాహం...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

హైదరాబాద్ జేఆర్సి కన్వెన్షన్‌లో సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది.ఈ వేడుకకు టీ జీ ఎం ఎఫ్ సీచైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ హాజరై నూతన వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వధూవరులు జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వివాహానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు హాజరై నూతన జంటను అభినందించారు.

## నేరేడుగొమ్ము కేజీబీవీ ఎస్.ఓ ను సస్పెండ్ చేయాలి



నేరేడుగొమ్ము ఆగస్టు 16 వార్త మిర్రర్:::::

నేరేడుగొమ్ముమండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను తలకిందులుగా ఆవిష్కరించిన ఘటనపై ఎన్ ఎస్ యూ ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు బాధ్యుడైన కేజీబీవీ ౹ూను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కేజీబీవీ పాఠశాలలో జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేయడం జాతీయ పతాకానికి అవమానమని శ్రీకాంత్ పేర్కొన్నారు. విద్యార్థులకు దేశభక్తి, జాతీయ గౌరవం, బాధ్యతాయుత పౌరసత్వం నేర్పాల్సిన విద్యాసంస్థలోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు.ఈ ఘటనపై సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, జాతీయ పతాకాన్ని తలకిందులుగా ఆవిష్కరించడానికి కారణమైన పరిస్థితులపై బాధ్యతను నిర్ధారించాలని కోరారు. కేజీబీవీ ౹ూతో పాటు ఘటనకు బాధ్యులైన పాఠశాల సిబ్బందిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “జాతీయ జెండా అవమానాన్ని సహించేది లేదు. బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ఎన్ ఎస్ యూ ఐ పోరాటం కొనసాగిస్తుంది” అని పానుగంటి శ్రీకాంత్ స్పష్టం చేశారు.

## గౌడ కుల వృత్తిని నీరుగారుసున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### బీసీ పీపుల్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్

### పెండింగ్ లో ఉన్న 17కోట్ల రూపాయలు

### గౌడ కుల వృత్తి దారులకు నిధులు మంజూరు చేయాలి

### పాపన్న జీవిత చరిత్రని పాఠ్యశంలో చేర్చాలి.




మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాశీ ట్యాంక్ బండ్ ఆవిష్కరించడం శుభ పరిణామం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లష్కర్ గూడలోమాట్లాడుతు తెలంగాణలోని 33 జిల్లాల్లోగౌడ వృత్తి చేసుకుంటు ప్రమాదవశాత్తు మరణించిన వృత్తిదారులు మరియు కాలు చేతులు విరిగిన ప్రమాద బాధితులకు 17 కోట్ల రూపాయలు ప్రభుత్వం దగ్గర పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కావున సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఆగష్టు18 రోజున రాష్ట్ర ప్రభుత్వ వెంటనే విడుదల చేసి వృత్తిదారులకు న్యాయం చేయాలని బీసీ పీపుల్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బొంగు వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గౌడలకు కోకాపేట్ లో ఐదు కోట్ల రూపాయలతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భవనం శంకుస్థాపన చేసి ఉన్నది.కావున సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా 50 కోట్ల రూపాయలు విడుదల చేసి వెంటనే పనులు ప్రారంభించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు.అదేవిదంగా గౌడ కార్పొరేషన్ కి నిధులు కేటాయించి గౌడ కులస్తులకు కల్లుగీత వృత్తిదారులకు నిధులు అందే విధంగా చూడాలి. కంఠం మహేశ్వర కవచ మోకులుకల్లు గీత వృత్తిదారులకు రెండు లక్షల మోపైలు, కల్లుగీత వృత్తిదారులకు వైన్స్ లో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 25% వాటాకల్పించి పాపన్న జయంతి ఉత్సవాలాలో ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో గౌడులకు కల్లుగీత వృత్తిదారులకు పాపన్న వారసులకు నిజమైన జయంతి నివాళులు అర్పించినట్లు అవుతుందని అన్నారు

# కుంభం మల్లారెడ్డి సార్ కుటుంబంలో తీవ్ర విషాదం-

# పది రోజుల వ్యవధిలో భార్య, కుమారుడు మృతి

### మల్లారెడ్డిని పరామర్శించిన- మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి

### కోటిరెడ్డి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన- కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం పట్టణ కేంద్రానికి చెందిన పూర్వ ఉపాధ్యాయులు కుంభం మల్లారెడ్డి ఇంట్లో విషాద ఛాయలు నెలకొన్నాయి ఈనెల 6 తేదీ వారి భార్య హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందింది. సరిగ్గా పది రోజులు గడవకముందే వారి ఏకైక కుమారుడు ప్రముఖ వ్యాపారవేత్త కుంభం వెంకటేశ్వర రెడ్డి (కోటిరెడ్డి) అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వారు మృతి చెందారు. కుంభం వారి కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

**కుంభం మల్లారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీహరి**

కుంభం వెంకటేశ్వర్ రెడ్డి (కోటిరెడ్డి) మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి ఎల్బీనగర్ లోని వారి నివాసానికి వెళ్లి కుంభం మల్లారెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మిమ్మల్ని ఓదార్చడానికి కూడా మాకు మాటలు రావడంలేదని. మీరు ధైర్యం చేసుకొని నిలబడాలని మనవరాలి భవిష్యత్తు కై మీరు అండగా నిలవాలని వారికి మనోధైర్యాన్ని అందించారు

**కుంభం వెంకటేశ్వర్ రెడ్డి (కోటిరెడ్డి) మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి**

కుంభం వెంకటేశ్వర్ రెడ్డి (కోటిరెడ్డి) మృతి చెందిన విషయం తెలుసుకున్న సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త జిశాన్ పటేల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొండ యాదగిరి గౌడ్, రాచకొండ రవీంద్ర చారి, ప్రముఖ వ్యాపారవేత్తలు ఎండి హజార్, పెద్దగోని రమేష్ గౌడ్, కుంభం శ్రీనివాస్ రెడ్డి పలువురు కోటిరెడ్డి మిత్రులు, బంధుమిత్రులు వారి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.









# బోనమెత్తిన బొమ్మల గుడి ప్రాంతం

## ఉదయం నుంచి అమ్మవారి ఆలయాలకు పోటెత్తిన భక్తులు







హయత్ నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ బొమ్మల గుడి లోని పలు కాలనీలో శ్రావణమాసం తొలి బోనాల మహోత్సవాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆ పరిధిలోని అమ్మవార్ల ఆలయాలకు ఉదయం నుంచి ఘనంగా భక్తులు అమ్మవారి బోనాల ప్రత్యేక శోభ సంతరించుకుంది. బొమ్మల గుడి పరిధిలోని పలు అమ్మవారి ఆలయాల్లో ఇలా శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి, మైసమ్మ తల్లి, భవాని మహంకాళి తదితర అమ్మవార్ల ఆలయాలకు బోనాలు సమర్పించేందుకు భక్తులు ఉదయం నుంచి పోటెత్తారు. మహిళలు వేపాకులు, పసుపు, కుంకుమలతో అలంకరించి బోనాలు నెత్తిన పెట్టుకొని అమ్మవార్ల ఆలయాలకు బయలుదేరారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి బెల్లం సాకపోసి, నైవేద్యం తో పాటు గాజులు, చేరే సారలు సమర్పించి వారి కుటుంబాలు చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ బోనాల మహోత్సవంలో పోతరాజుల విన్యాసాలు, డప్పుల దరువుల చప్పులతో ఎటు చూసినా బొమ్మల గుడి ప్రాంతమంతా హోరెత్తింది. వివిధ పార్టీల నాయకులు. పలు కుల సంఘాల నాయకులు. కాలనీ సంఘాలు అమ్మవారిని దర్శించుకుని వేడుకున్నారు బోనాల సందర్భంగా పలు కాలిన నాయకులు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు

## రాయికల్ మండల నూతన ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గం నియామకం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 16

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ బోగ(శ్రావణి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గం నియమించడం జరిగింది. అధ్యక్షులుగా గొడ్డండ్ల రాజగోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా ఆడెపు సురేష్, ఉపాధ్యక్షులు గా బిదిరాజ్ వినోద్, ఎనగందుల రాకేష్, సహ కార్యదర్శి గా అరపెల్లి శంకర్ లు నియమించడం జరిగింది. పైన పేర్కొన్న పదవులు తక్షణమే అమల్లోకి వస్తాయి. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గొడ్డండ్ల రాజగోపాల్, కార్యదర్శి ఆడెపు సురేష్ మాట్లాడుతూ మా పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఓబీసీ సమాజం, పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, ఈ బాధ్యతలను మాకు అప్పగించి మమ్ములను నియమించిన బీజేపీ పెద్దలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి, ఎస్ టి మోర్చ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తిరుపతి నాయక్, మండల అధ్యక్షుడు ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్, మండల ఉపాధ్యక్షులు సంకోజి మహేష్, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జితేందర్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి శిశు మందిర్ పూర్వ వైభవానికి రూ.1.11 లక్షల విరాళం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 16 శ్రీ సరస్వతి శిశు మందిర్ రాయికల్ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ చిలుకమర్రి పరాంకుశాచార్యుల సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడంతో పాటు విద్యా అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో ప్రముఖ న్యాయవాది చిలుకమర్రి మదన్మోహన్ రూ.1,11,111 విరాళాన్ని అందజేశారు. స్వర్గీయ చిలుకమర్రి పరాంకుశాచార్యులు శిశు మందిర్ అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను పెంపొందించడంలో శిశు మందిర్‌ది విశిష్ట పాత్ర అని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధికి దాతలు, పూర్వ విద్యార్థులు, పట్టణ ప్రముఖులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. శిశు మందిర్ పూర్వ వైభవం కోసం రూ.1,11,111 విరాళం అందించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు. మరింత మంది దాతలు స్పందించి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పూర్వాచార్యులు, పూర్వ విద్యార్థులు, శిశు మందిర్ అభివృద్ధి కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజుల పసికందుకు రక్తదానం చేసిన పాత్రికేయుడు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 16

అత్యవసర పరిస్థితుల్లో నాలుగు రోజుల పసికందుకు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పాత్రికేయుడు నాగమల్ల శ్రీకర్. జగిత్యాల పట్టణానికి చెందిన శివకుమార్ దంపతులకు ఇటీవల కవల పిల్లలు జన్మించారు. వీరిలో నాలుగు రోజుల పసికందుకు అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరం ఏర్పడింది. విషయం తెలుసుకున్న నాగమల్ల శ్రీకర్ వెంటనే స్పందించి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి పసికందు ప్రాణాలు కాపాడేందుకు తన వంతు సహాయం అందించిన శ్రీకర్‌ను పట్టణ ప్రజలు, పాత్రికేయులు అభినందించారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

## మామిడిగట్టు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా వేల్పుల నర్సయ్య



వార్త మిర్రర్,మందమర్రి, ఆగస్ట్16:

మందమర్రి మండలం లోని మామిడిగట్టు గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులుగా వేల్పుల నర్సయ్య మాదిగను ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జిలు తైదల జంపన్న, ఆసంపెల్లి శివకుమార్ లు నియమించారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఈ మేరకు గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటి గౌరవ అధ్యక్షులుగా వేల్పుల బాపు, ప్రదాన కార్యదర్శిగా వేల్పుల ప్రదీప్, కార్యదర్శిగా వేల్పుల అంకయ్య, కార్యనిర్వాహక సభ్యులుగా గోల్కొండ సాగర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జి తైదల జంపన్న మాట్లాడుతు మాదిగల ఆత్మగౌరవం కోసం మాదిగ జాతి ఐక్యతకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వేల్పుల రవి, సునీల్, మధునయ్య లు పాల్గోన్నారు.

## సంఘమిత్ర యూత్ నూతన కార్యవర్గానికి సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 16

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో సంఘమిత్ర యూత్ నూతన కార్యవర్గాన్ని శు క్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడుగా జిల్లాల చిన్న మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడుగా పడిగెల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎద్దండి జితేందర్ రెడ్డి, కోశాధికారిగా బొడగం తిరుపతి రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా తురగ శ్రీనివాస రెడ్డి, కొయ్యడి జైపాల్ రెడ్డి, తురగ నవీన్ రెడ్డి, బోడగం శ్రీకాంత్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరికి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ అభివృద్ధికి పాటుపడాలని, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివాజీ గోనేకాపు రెడ్డి సంఘం సభ్యులు, సంఘమిత్ర శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# 2009--2011 తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 16:

మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న 2009--2011 విద్యా సంవత్సరానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాలలో పీజీ విద్యనభ్యసించిన సుమారు 200 మంది విద్యార్థి ఉద్యమకారులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరై ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమానికి 2009--2011 కాలంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా సేవలందించిన ప్రొఫెసర్ టి. తిరుపతిరావు, అదే కాలంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాళ్లుగా పనిచేసిన ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, ప్రొఫెసర్ కేశవ నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకుంటూ విలువైన సందేశాలను అందించారు.ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమకారులు మాట్లాడుతూ.. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు సైతం తెగించి ముందువరుసలో నిలిచిన 2009--2011 కాలానికి చెందిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఉద్యమకారులందరినీ ప్రభుత్వం అధికారికంగా ఉద్యమకారులుగా గుర్తించాలని కోరారు. భవిష్యత్తులో ప్రభుత్వం ఉద్యమకారులకు కల్పించే సంక్షేమ కార్యక్రమాలు, ప్రయోజనాలు, ఇతర అవకాశాల్లో 2009--2011 విద్యార్థి ఉద్యమకారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డా. దేవులపల్లి పరశురాములు, డా. యుగేందర్‌నాథ్, డా. మంతెన సతీష్, కుమార్, కృష్ణమూర్తి, కత్తి సైదులు, రాజేష్, రాజు, కొల్లూరి వెంకటేష్, వెంకట్, డా. ఎల్లస్వామి, పల్లెర్ల సుధాకర్, కళ్యాణ్, రవి, బాపురెడ్డి, విజయ్, సర్దార్ రాజు, అరవింద్, రాజేందర్‌తో పాటు 2009--2011 బ్యాచ్‌కు చెందిన విద్యార్థి ఉద్యమకారులు పాల్గొన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, నాటి ఉద్యమ సహచరుల ఆత్మీయతను చాటిచెప్పిన ఈ సమావేశం భావోద్వేగభరితంగా, విజయవంతంగా సాగింది.

# గత సంవత్సర కాలం నుండి పెళ్లైనటువంటి కుటుంబాల ఆడబిడ్డలకు ఇంతవరకు ఆర్థిక సాయం లేదు

### పత్రిక సమావేశం లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 16

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవం అని అమల్లో ఉన్నటువంటి రేషన్ కార్డ్స్ కు స్మార్ట్ కార్డ్ అనే నేపంతోని దానికి అదనంగా చేర్చింది ఏంటి అంటే ఆయన బొమ్మ చేర్చారు. ప్రజలలో ఎక్కడ ఆయనను మర్చిపోతారో అని ఇలా అయిన గుర్తు ఉంటుంది అనే భావన తోని ఈ రేషన్ కార్డు ప్రక్రియ కొత్తగా చేసినట్టు కనబడుతోంది. ఎన్నికలలో మహాలక్ష్మి ప్రతి ఆడబిడ్డకు 2,500 రూపాయలు ప్రతినెల పెంక్షన్ సౌకర్యం కల్పింప చేయబడే విదంగా వాగ్దానం చేశారు. 33 మాసాలు గడుస్తుంది నిరుపేదలు భూమి లేని వ్యవసాయ కూలీలు ఉన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అని నెలకు 1,000 రూపాయలు ఇస్తా అన్నారు సంవత్సరం క్రితం ఎన్ ఆర్ జి ఎస్ కార్డు ఉన్నవారిని ఎంపిక కూడా చేశారు కానీ ఇంతవరకు పెన్సన్ ఇవ్వలేదు. అటో రిక్షా కార్మికులకు వారి ఉపాధి ఒకవైపు పెట్రోల్ డీజిల్ పెరుగుదల ఇంకొక వైపు ఆశించిన మేరకు ఆకు పెన్సి లభించకపోవడం వారికి నెలకు వారికి నెలకు1000 ఇస్తా అన్నారు. కొత్తగా అమలు చేయబడే కార్యక్రమాలు ఒకవైపు చేయలేకపోవడమే కాకుండా గతంలో కేసీఆర్ అమలు చేసినటువంటి కార్యక్రమాలు రైతుబంధు ఏ విధంగా నీరు గార్చారు? ఏ పంటకు వస్తది, ఏ పంటకు రాదు తెలియని పరిస్థితి. కనీసం రైతు బీమా ఆనాడు కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విదంగా రైతు అకాల మరణానికి గురైనట్టు అయితే ఆ రైతు కుటుంబానికి ఒక భరోసా కల్పింప చేయబడే విధంగా 5 లక్షల రూపాయలు కార్యక్రమం అమలు చేశారు. రైతు భరోసా ప్రీమియం 14 ఆగస్టు లోపల చెల్లించాలి. గతంలో అమలు చేయబడుతున్న ప్రీమియం 15 ఆగస్టుతో ముగిసి పోయింది. ఎవరు అయిన అకాల మరణానికి గురి అయితే రైతు కుటుంబానికి ఏ విధమైనటువంటి ఆర్థిక కల్పించే అవకాశం లేకుండా పోతుంది. కళ్యాణ లక్ష్మి శాది ముబారక్ కదా? కేసీఆర్ విధంగా ఒక ఆడబిడ్డ పెళ్లికి బిలో పోవర్టీ లైన్ ఉన్న వారికి కులం లేదు మతం లేదు కులం లేదు, మతం లేదు కేవలం పేదలకు ఆర్థిక సాయం అందిపజేసే విధంగా కార్యక్రమం అమలు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దానికి అదనంగా తులం బంగారం జోడిస్తానని చెప్పింది. ఇప్పుడు తులం పక్కన పెడితే రేవంత్ రెడ్డి అసలు లక్ష్యకు మోసం తెచ్చాడు. గత సంవత్సర కాలం నుండి పెళ్లైనటువంటి కుటుంబాల ఆడబిడ్డలకు ఇంతవరకు వాళ్ళకి ఆర్థిక సాయం లేదు. తల్లి అయితే గాని ఆర్థిక సహాయం అందిప చేయలేని పరిస్థితి కనబడుతోంది. పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా ఒకవేళ కొనసాగితే ఎక్కడ కేసిఆర్ కు పేరు వస్తుందో అని కుట్రపూరితంగా సంవత్సర కాలం నుండి చెల్లింపులు లేక వెళ్ళు వెతుతున్న విమర్శలను పక్కదారి పట్టించడానికి కోర్టులో న్యాయస్థానంలో రేవంత్ రెడ్డి వారి అన్యాయుల తోని ప్రశ్నింప చేసిండు. సాధారణంగా ఒక ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమం ఎవరైనా థర్డ్ పార్టీ ప్రశ్నిస్తే ప్రభుత్వం కార్యక్రమ అమలును సమర్ధించుకుంటుంది కానీ కనీసం జవాబు కూడా దాఖలు చేయలేక పోయిండు అంటే దీని బట్టి జనం గమనించాలి. ప్రభుత్వం కుట్ర కనబడుతోంది. గత కెసిఆర్ ప్రభుత్వం రైతాంగానికి సంబంధించి కానీ నిరుపేద వర్గాలకు ఆత్మవిశ్వాసం నింపే విధంగా అమలు చేసే కార్యక్రమాన్ని నీరుగారుస్తున్నారు. ఈ మధ్య హాస్పిటల్ వెళ్తే ప్రసూతి అయిన మహిళను చూడడానికి అక్కడి స్టాఫ్ అడిగిన కేసీఆర్ కిట్టు అని ఇంకా ఎక్కడి కేసీఆర్ కిట్టు సార్ అది ఎప్పుడో మాయం అయిపోయింది అని అన్నారు. అంతే కాదు గతంలో ఆడబిడ్డ ప్రసవిస్తే మగ పిల్లవాడు అయితే 11,000 ఆడపిల్ల అయితే 13,000 ఇస్తుండే ఇప్పుడు కేసీఆర్ కిట్టు లేదు ఆర్థిక సహాయం లేదు ఏం చేస్తున్నారు ఎందుకు రాజ్యానికి వచ్చావు ఇంకా బొమ్మ పెట్టుకోవడితివి ఈ చేసే కార్యక్రమాలు సక్కగా ఉంటే ఎవరు ఎందుకు మర్చిపోతారు. ఈ రోజు కేసీఆర్ ని మర్చిపోతున్నారా అందరు మళ్ళీ కేసీఆర్ రావాలి అని ఎందుకు అంటున్నారు? వారు అమలు చేసిన కార్యక్రమాలు ప్రజా సంక్షేమం కొరకు చేపట్టే కార్యక్రమాలు కాబట్టి కెసిఆర్ ని తలుచుకుంటున్నారు కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారు. అనాడు కెసిఆర్ 58 సంవత్సరాలకు వృద్ధాప్య పెన్షన్ అమలు చేస్తే రేవంత్ రెడ్డి పిసిసి ప్రెసిడెంట్ ఉండగా 57 సంవత్సరాలకు ఇస్తా అన్నారు. అధికారానికి వచ్చి 33 మాసాలు అవుతుంది ఏమైంది ఎంతమందికి వృద్దులకు అవ్వలకు తాతలకు నూతన పెన్షన్ ఇచ్చారు. వృద్ధాప్య పెన్షన్ అమలు చేయలేకపోవడం నేరం. నేరమని ఎందుకు చెప్పాల్సి వస్తుంది అంటే ఇదే రేవంత్ రెడ్డి చట్టం పాస్ చేశారు. అసెంబ్లీలో తల్లిదండ్రుల పోషణ నిర్లక్ష్యం చేస్తే ఆ పిల్లలు శిక్ష అర్హులని చట్టం పాస్ చేశారు. వృద్ధుల పోషణ నీవు నిర్లక్ష్యం చేస్తే శిక్ష అర్హుడువి అవుతావ కాదా? బీడీ కార్మికులు ఉత్తర తెలంగాణ రాయికల్ మండలంలో వేల సంఖ్యలో ఉంటారు. కెసిఆర్ బీడీ కార్మికులకు పెన్షన్ అమలు చేసిన నాడు బీడీ పరిశ్రమ అంతా హర్షనీకం వ్యక్తం చేసింది గొప్ప కార్యక్రమం దేశంలోనే లేదు. 33 మాసాల నుండి ఒక్కరికి బీడీ కార్మికులకు పెన్షన్ మంజూరు లేదు. సంక్షేమ పథకాలు ఏవి అమలు చేయకుండా ఉన్నాయి నీరుగారుస్తున్నారు మళ్లీ రేషన్ కార్డుల పైన నీ బొమ్మ ఎందుకు రేవంత్ రెడ్డి ఆలోచన ఏ విధంగా కొనసాగుతుందో గమనించండి. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆడబిడ్డల ఉసురు పోసుకుంటున్నావు. ఈరోజు నువ్వు నీరు గారిచే అమలు చేయని కార్యక్రమాలను ప్రత్యక్షంగా మహిళల సంక్షేమ కార్యక్రమాలు నీవు నీరుగారుస్తున్నావ్. ఆడబిడ్డల ఉసురు పోసుకున్నాడు ఎవరు బాగుపడరు రేవంత్ రెడ్డి కూడా బాగుపడడు. దురదృష్టం ఏంటి అంటే ఇంకా రెండేళ్లు ఈ రేవంత్ రెడ్డిని భరించాలి. స్మార్ట్ రేషన్ కార్డు ఇంత ఆర్భాటం చేసి ఆరంభింపచేశావు కదా అమలు నిలిపివేయ బడ్డ వృద్ధాప్య పెన్షన్ బీడీ కార్మికుల పెన్షన్ ప్రసూతి ఆర్థిక సహాయం కేసీఆర్ కిట్ రైతు బీమా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను తక్షణమే పునరుద్ధరింపచేయు. 4,000 పెన్సన్ కాదు 2,000 పెన్సన్ లేదు. ఆర్భాటాలు ప్రచారాలు కాదు సంక్షేమ పథకాలు అమలు చేయండి

# సుపరిపాలనకు నైతిక విలువలకు స్ఫూర్తి అటల్ జీ..

### మచ్చలేని నాయకుడు వాజ్పేయి.. బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్..



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 16

భారత దేశంలో నీతికి నిజాయితీకి నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు సుపరిపాలనకు నిలువెత్తు నిదర్శనం అటల్ బిహారీ వాజుపేయి అని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి గారి వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన 8వ వర్ధంతి సందర్భంగా వాజుపాయి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1924 డిసెంబర్ 25 రోజున గ్వాలియర్ లోని ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన అటల్ బిహారీ వాజ్పేయి ఆర్ఎస్ఎస్ లో చేరి పూర్తిస్థాయి సేవకుడిగా ప్రచారక్ గా దేశ సేవకు వారి జీవితాన్ని అంకితం చేసిన జాతీయవాది అని కొనియాడారు. వాజుపాయ్ గారు కవిగా జాతీయవాదాన్ని బలపరిచే పత్రికలకు సంపాదకులుగా పనిచేశారు. 1957లో మొదటిసారిగా పార్లమెంటుకు ఎన్నికైన తర్వాత పార్లమెంటులో ప్రజా సమస్యలపై అప్పటి ప్రభుత్వాన్ని నిలదీశారని వారి వాగ్దాటికి జవహర్లాల్ నెహ్రూ సైతం మంత్రముగ్ధుడై ఏదో ఒక రోజు ప్రధాని కాగల సామర్థ్యం వాజుపాయ్ గారికి ఉందని కొనియాడారని గుర్తు చేశారు. 1996లో 13 రోజులపాటు ప్రధానిగా తర్వాత 13 నెలలుగా ప్రధానమంత్రిగా పనిచేసి అప్పుడు ఉన్న రాజకీయ అస్థిరత వల్ల జరిగిన బల నిరూపణలో ఒక్కో ఓటు తేడాతో ప్రధానమంత్రి పదవిని త్యజించారని తిరిగి 1999లో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రధానమంత్రిగా పనిచేసిన కాలం ఒక స్వర్ణ యుగమని ఎలాంటి మచ్చలేని రాజకీయ దురంధరుడు అని అన్నారు. పాకిస్తాన్ తో జరిగిన కార్గిల్ యుద్ధంలో చివరి చొరబాటుదారుని వరకు తరిమికొట్టి భారతదేశం ఎవరి ముందు తలవంచదని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడానికి భూగర్భంలో అని పరీక్షలు జరిపి జై జవాన్ జై కిసాన్ కాదు జై విజ్ఞాన్ అని భారత దేశం సత్తా ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడని కావేరి జల వివాదాన్ని చిటికలో పరిష్కరించి బిజెపి చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలమని పరిపాలన సౌలభ్యం కోసం మూడు రాష్ట్రాలు ఏర్పాటు చేసిన ఘనత వాజుపేయి గారిదని అన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రలో ఉత్తమ పార్లమెంటేరియన్ గా నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు పునాది వేస్తే నేడు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అవినీతి రాజకీయాలకు బార్లు తెలిసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ జిల్లా నాయకులు కస్తూరి సత్యం జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు ఇట్నేని రమేశ్ కౌడు వెంకట్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా బోనాల ఉత్సవాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 16... శ్రీశ్రీ మాతా నల్లపోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు మేడల మల్లికార్జున్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రకాష్‌రెడ్డి, బీజేపీ నాయకులు రాగిరి మోహన్‌రెడ్డి, గోపాల్‌గౌడ్, చౌలహరి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేశాపాక నర్సింగ్‌రావు, దేశాపాక భిక్షపతి, జంగం అశోక్, వాసుదేవరావు, కొమ్మట ఆశన్న, శ్రీమూర్తి నాగరాజుతో పాటు పలువురు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



## జైభీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### రక్తదానం చేయండి ప్రాణదాత అవ్వండి

### ఒక చుక్క రక్తం ఒక కుటుంబానికి వెలుగు

వార్త మిర్రర్ శంకర్ పల్లి మండలం ఆగస్టు 15

ఈ రోజు శంకర్ పల్లి మండల పరిధిలో ని లక్ష్మా రెడ్డి గూడ గ్రామంలో 80వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా జైభీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు గ్రామ పంచాయతీ 8వ వార్డు మెంబర్ ఊ రవీందర్ ఈ కార్యక్రమానికి ప్రధాన పాత్ర పోషించారు సంగారెడ్డి జనరల్ హాస్పిటల్ వైద్య బృందం ఈ కార్యక్రమానికి హాజరై రక్తాన్ని సభ్యుల నుండి సేకరించడం జరిగింది ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం మనిషి జీవితానికి అత్యంత ప్రాధాన్యత మైన సూక్తి మనిషి శారీరకంగా ఉల్లాసంగా ఉండాలంటే రక్తాన్ని దానం చేయాలి ప్రమాదంలో ఉన్న సాటి వ్యక్తికి రక్త దానం చేయడం మన ధర్మం కృత్రిమ రక్తం తయారు చేయడం సాధ్యం కాదు కాబట్టి మానవుని రక్తం ఏకైక ఆధారం అందుకే ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తికి లింగ మత కుల బేదం లేకుండా రక్త దానం చేయాలి యువకులు స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొని సదరు వ్యక్తులను కాపాడాలని ఆయన సూచించారు భవిష్యత్తులో ఏ వ్యక్తికి అపద వచ్చిన యువకులు ముందుండాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు, యూత్అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయ ప్రదం చేశారు.



## సీతాఫలమండిలో ఘనంగా బోనాల ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్ట్ 16 ... శ్రావణమాస బోనాల పండుగ సందర్భంగా సీతాఫలమండిలోని మేడిబావి ముత్యాలమ్మ పోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. టీడీపీ సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఫౌండర్ చైర్మన్ కళా ప్రకాష్ వల్లారపు శ్రీనివాస్ కుమార్‌ను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలందరిపై అమ్మవార్ల కరుణ, ఆశీస్సులు ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించేలా దీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పరిటాల విజయ్‌కుమార్, గరిగె ప్రవీణ్‌కుమార్, పొట్టి శ్రీను, జగదీష్‌గౌడ్, వెంకటస్వామి, మురళీకృష్ణ, చందర్ ముదిరాజ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## చవితి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

### స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ

### ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగస్టు16ఆదివారం భానువాసరే శ్రావణ మాసం శుక్ల పక్షం చవితి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, కోశాధికారి గోపి-స్వాతి, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, వేముల హరికృష్ణ-రూప, రుచిత, ఆనంది, శుభాష్, ఎలిమేల సత్యనారాయణ, అర్చకులు శ్రీహరి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసిన వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 16

చౌటుప్పల్ పురపాలక సంఘ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వినయ్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, చౌటుప్పల్ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# లయన్స్ క్లబ్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 16 లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో.నేలపట్ల గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ గుర్రం శ్రీధర్ జ్ఞాపకార్థంగా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగా నేలపట్ల గ్రామంలో పేద ప్రజలకు, కంటి, పంటి, గుండెకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్యానికి వైద్య సలహాలు మరియు సూచనలు అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఉప్పు ఆంజనేయులు, కార్యదర్శి దాచేపల్లి రాజు గుప్తా, కోశాధికారి. బత్తిని రఘు గౌడ్, గ్రామ సర్పంచ్. గంగాపురం వసంత నాగేష్ గౌడ్, ఉప సర్పంచ్. చిన్నం బాలరాజు, పిల్లలమర్రి శ్రీనివాస్, కోడెం రాములు, గుర్రం ప్రమోద్ కుమార్, గుర్రం వేణు, తిరందాసు జగన్నాథ్, కాసుల వెంకటేశం గౌడ్, గుర్రం శ్రీధర్, గంజి లింగేష్, పాల్గొనడం జరిగింది.



# పెయింటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గంగాపురం రమేష్..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 16

చౌటుప్పల్ డివిజన్ పెయింటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా వలిగొండ మండలం సంగం గ్రామానికి చెందిన గంగాపురం రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెయింటింగ్ వృత్తిలో ఉన్న కార్మికుల సంక్షేమం, ఐక్యత, వృత్తి నైపుణ్యాభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా ఎండీ సలీం ఖాన్, ముత్యాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా మందూరి మహేష్, సహాయ కార్యదర్శిగా పిల్ల సాగర్, కోశాధికారిగా అంకూరి బాబు శంకర్, ఉప కోశాధికారిగా ఆరుట్ల గణేష్ ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శులుగా ఏచూరి అనిల్, ఎస్కే జావిద్లను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా మల్లేష్, అంజి, కృష్ణ, వి. మల్లేష్, గౌరవ అధ్యక్షులుగా బండమీది ఎల్లయ్య, పిల్ల మల్లేష్, ఎర్ర శంకరయ్య, గౌరవ సలహాదారులుగా ఊదరి నరసింహ, మందూరి గాలయ్యలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గంగాపురం రమేష్ మాట్లాడుతూ పెయింటర్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని



తెలిపారు. పెయింటింగ్ కార్మికులకు వృత్తిపరమైన శిక్షణ, భద్రతా ప్రమాణాలపై అవగాహన, సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. పెయింటర్ల ఐక్యతను బలోపేతం చేస్తూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు..

# తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పునర్వ్యవస్థీకరణ...

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ ఎం.ఎ నగర్‌లోని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాలయ్య నివాసంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం లాలయ్య అధ్యక్షతన జరిగింది.సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసిన మేకల చేరాలు మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.అనంతరం రాష్ట్ర కమిటీని పునర్వ్యవస్థీకరిస్తూ తీర్మానించారు. వెలమకంటి దయాకర్ ను రాష్ట్ర అధ్యక్షుడిగా పారంది స్వామిలిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోతరాజు లాలయ్య జన్ను నరసయ్య లను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, ఉపాధ్యక్షురాలు మల్లెల్ల జయశ్రీ, రాష్ట్ర కార్యదర్శి దప్పు నగేష్, గ్రేటర్ అధ్యక్షులు ఘనపురం రవిందర్ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ అంబేద్కర్ సంఘం నూతన కమిటీ మియాపూర్‌లో జరిగిన తెలంగాణ అంబేద్కర్ సంఘం సమావేశంలో వెలమకంటి దయాకర్ రాష్ట్ర అధ్యక్షుడిగా, పారంది స్వామి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. పోతరాజు లాలయ్య, జన్ను నరసయ్యలను అధ్యక్షులుగా నియమించారు.



# దేవరకొండలో ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు





దేవరకొండ ఆగస్టు 16 వార్త మిర్రర్::

బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే తీజ్ పండుగ ఉత్సవాలను ఈ ఏడాది దేవరకొండలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి 26వ తేదీ వరకు తాటికోల్ రోడ్డులోని టీటీడీ కళ్యాణ మండపంలో ఉత్సవాలను నిర్వహించనున్నట్లు రామ్ రామ్ బంజారా సేవా సంఘం ప్రతినిధులు తెలిపారు.దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి వార్డు, గ్రామం, తండా నుంచి బంజారా సోదరీమణులు, సోదరులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.“తీజ్ పండుగ మన సంస్కృతి, మన సంప్రదాయం, మన ఐక్యతకు ప్రతీక. బంజారా సంస్కృతి వైభవాన్ని చాటే ఈ వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి” అని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమానికి రామ్ రామ్ బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రామావత్ వంశీ, కార్యదర్శి నేనావత్ మాత్య, ప్రధాన కార్యదర్శి జాతావత్ జయప్రకాశ్, కోశాధికారి నేనావత్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.కార్యక్రమంలో నాగార్జున, మాకట్లల్, శంకర్, వినోద్, నాగరాజు, ఈశ్వర్, తిరుపతి, కిరణ్ తదితరులు ముఖ్యంగా పాల్గొంటున్నారు.

# యువతే భారతావనికి భవిష్యత్తు

### -ఘనంగా యువ సమ్మేళనం

వార్త మిర్రర్ మందమర్రి ఆగస్టు 16:

యువతే భారతదేశానికి భవిష్యత్ అని యువశక్తిని సద్వినియోగం చేసుకొని భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ కోడిపాక కృష్ణ భాస్కర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని లక్ష్మీ భవాని గార్డెన్స్ లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించినయువ సమ్మేళనం కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశానికి గొప్ప ఆస్తి యువశక్తి అని యువశక్తిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చున్నారు. యువతలో ఐక్యత, సేవా భావం పెంపొందించేందుకు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యువశక్తి సమ్మేళనాలు నిర్వహించి వారిలో దేశభక్తిని పెంపొందించేందుకు యువ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామ న్నారు. దేశం పట్ల భక్తి భావాన్ని కలిగి ఉండి పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, గో సంరక్షణకు కృషిచేసి మన సనాతన ధర్మాలను, ఆచార వ్యవహారా లను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర విస్తారక్ రజనీకర్, డాక్టర్ కౌండిల్య, కామాఖ్య దేవాలయ అర్చకులు సతీష్ భవానీ, సహ ప్రాంత గ్రామ వికాస సహ



సంయోజక వేంపల్లి ప్రతాప్, నగర కార్యవాహ ఉప్పుట్ల పోచం, ధర్మ జాగరణ పూర్తి సమయ ప్రచారక్ అరుణ్ కుమార్, ఖండ ప్రముఖ ఆకుదారి లక్ష్మీనారాయణ, సంఘ కార్యకర్తలు రామటింకి పోశం, రామటెంకి దుర్గరాజు, వాసాల కుమార్, చిలుక జనార్ధన్, పోతరవేణి సదానందం, చెలిమేటి చంద్రమౌళి, దుస్స రాజన్న, జమాల్పురి సత్తన్న, ఆవుల శ్రావణ్ కుమార్, పూర్ణచందర్, దివి దీక్షితులు, సంజీవరావు, శివ లు పాల్గొన్నారు.

## కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మూగ ,చెవిటి పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ

### మానవ సేవలోనే- మాధవుడిని కలుద్దాం- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

వనస్థలిపురంలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మూగ, చెవిటి పాఠశాల విద్యార్థులకు, పూజ చోకార్డ్ జన్మదినం సందర్భంగా వారి సహకారంతో అల్పాహార వికరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, రుచికరమైన అల్పాహారాన్ని స్వీకరించిన విద్యార్థులు వారి భావాలతో సైగలతో కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ కు ధన్యవాదాలు తెలిపారు. కృష్ణ గోపాల్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్



కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ “మానవసేవయే- మాధవ సేవగా” భావించి అనాధలకు, అభాగ్యులకు, నిరుపేదలకు, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, మూగ చెవిటి పాఠశాల విద్యార్థులకు, అనాధ పాఠశాల విద్యార్థులకు “ఒక పూట కడుపు నింపడానికి” మా సమితిని సంప్రదించి?? 8106876999 మీ సేవలను కొనసాగించాలని తెలిపారు

